సైబర్ సెక్యూరిటీ రాజధానిగా హైదరాబాద్




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 222 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 09 ఆగస్టు 2025



# భారీ వర్షాలతో నగరంలో
# ఇక్కట్లు

అప్రమత్తంగా ఉండాలి సీఎం ఆదేశం

పొంగి ప్రవహిస్తున్న మూసీ నది

ఈదులవాగులో కొట్టుకు పోతున్న కారును కాపాడిన స్థానికులు




**హైదరాబాద్,ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలా వుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం మిగతా2లో...

## 'దౌత్య సంబంధాలను పటిష్టం
# చేసుకుందాం'..

పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించుట్లు ప్రకటన



**న్యూఢిల్లీ,ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** ట్రంప్ సుంకాల బెదరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు- తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు- ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.

# మాటల్లేవు..
# మాట్లాడుకోవడాలు లేవు

భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు



**న్యూఢిల్లీ, 08 (పిసిడబ్ల్యు న్యూస్):** భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చిపోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ మిగతా2లో...



# 11న బిజెపిలోకి
# గువ్వల బాలరాజు

ఐదుగురు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు

**హైదరాబాద్,ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపిలో చేరబోతున్నారు. ఇప్పటికే ఈ విషయం మిగతా2లో...

# ఫోన్ ట్యాపింగ్‌లో
# వేల కోట్ల వల

వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్

ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి

భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు

అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది

ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే

సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు

సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్

సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్



**హైదరాబాద్,ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):**సిట్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇవ్వట్లేదని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సిట్ అధికారుల మీద తనకు నమ్మకం లేదని అన్నారు. ఫోన్ ట్యాఫింగ్ కేసులో సిట్ విచారణకు బండి సంజయ్ హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ పై తన వద్ద ఉన్న ఆధారాలను సిట్ విచారణలో సమర్పించారు. మార్గమధ్యలో ఖైరతాబాద్ హనుమాన్ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్లు, విచారణ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి నాటకాలు మిగతా2లో...

# బిజెపికి తొత్తుగా
# ఎన్నికల సంఘం



- ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం
- తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

**బెంగళూరు,ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు మిగతా2లో...

# ఉజ్వల్ యోజనకు
# సబ్సిడీ కొనసాగింపు

చమురు కంపనీలకు 30 వేల కోట్ల సబ్సిడీ చెల్లింపు

కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ,ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** మోదీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపనీలకు (ఓఎంసీలు)కు 30 వేల కోట్ల సబ్సిడీని కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశీ యఎల్‌పీజీ అమ్మకాలపై కంపె నీలకు కలిగేనష్టాలను భర్తీ చేయ డానికి

మిగతా2లో.




# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**విశాఖపట్నం, ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** సృష్టి ఫెర్టిలిటీ- కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో మిగతా2లో.

# కెటిఆర్‌కు రాఖీ కట్టిన
# లగచర్ల గిరిజన మహిళలు



# మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు. అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

(మొదటి పేజీ తరువాయి)

ఆడుతున్నాయని, ఎన్ని ఆధారాలు ఉన్నప్పటికీ మాజీ సిఎం కెసిఆర్ కుటుంబంలో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐకు అప్పగిస్తే మొత్తం బయటపెడతామని సూచించారు. విచారణకు రావాలని గత నెల తనకు సిట్ నోటీసులు ఇచ్చిందని, పార్లమెంటు సమావేశాల దృష్ట్యా విచారణకు రాలేకపోతు న్నట్లు చెప్పానని అన్నారు. ఇవాళ సిట్ విచారణకు హాజరై అడిగిన వివరాలు ఇచ్చానని, తన వద్ద ఉన్న రికార్డులు, ఆధారాలు సిట్ కు అందజేశానని తెలియజేశారు. కేంద్రమంత్రిగా, బాధ్యత గల పౌరుడిగా ఆధారాలు సమర్పించానని, తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ను మొదట బయటపెట్టిందే తాను అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కు మొదటి బాధితుడిని తానే అని అన్నారు. తన కుటుంబ సభ్యులందరిపై ఫోన్లపై నిఘా పెట్టారని బండి సంజయ్ ధ్వజమెత్తారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసు లు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు- ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు-ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు- పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటువంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# కెటీఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు

**హైదరాబాద్,ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కొడంగల్ నుంచి వచ్చిన గిరిజన సోదరీమణులు రాఖీ కట్టి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ప్రభుత్వం తమ జీవితాలను, జీవనాధారమైన వ్యవసాయ భూములను లాక్కున్నప్పుడు, తమకు ఒక అన్నలా అండగా నిలిచిన కేటీఆర్‌కు రాఖీ కట్టామని వారు తెలిపారు. కొడంగల్ మండలం లగచర్ల గ్రామం రోటిబండ తండాకు చెందిన జ్యోతి, మరికొంతమంది మహిళలు కేటీఆర్ నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. లగచర్ల భూ పోరాటం సమయంలో నిండు గర్భిణిగా ఉన్న జ్యోతిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసులు దౌర్జన్యం చేశారని, ఆమె భర్తను జైలుకు పంపిన, సమయంలో కేటీ-ఆర్ ఢిల్లీ వెళ్లి పలు కమిషన్లకు ఫిర్యాదులు చేసి, జ్యోతితో పాటు- లగచర్ల గిరిజనులకు, పేద రైతన్నలకు జరుగుతున్న అన్యాయాన్ని ఢిల్లీ వేదికగా ఎండగట్టారు. దీని ఫలితంగా, ప్రభుత్వం భూసేకరణను వెనక్కి తీసుకుందని వారు తెలిపారు. కేసుల కారణంగా జైలుపాలైన లగచర్ల సోదర సోదరీమణులందరికీ కేటీఆర్ అన్నగా అండగా నిలబడి, న్యాయ సహాయం అందించారని, అందరినీ జైలు నుంచి విడిపించారని వారు తెలియజేశారు.

# సైబర్ సెక్యూరిటీ రాజధానిగా హైదరాబాద్




**హైదరాబాద్,ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** దేశంలో సైబర్ సెక్యూరిటీకి రాజధానిగా హైదరాబాద్ ఎదుగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో శుక్రవారం జోహో కార్పొరేషన్‌కు చెందిన మ్యానేజ్ ఇంజిన్ నిర్వహించిన షీల్ ఎన్ఎక్స్ జీ 2025 - సీఐఓ కనెక్ట్ సిరీస్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ దేశంలోనే మొట్టమొదటి సైబర్ సెక్యూరిటీ బ్యూరోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. నెలకు 1,200 కుపైగా కేసులు పరిష్కరిస్తోంది. అత్యధిక శిక్ష విధింపు రేటు నమోదు చేసిన ఈ బ్యూరోను జిల్లాల స్థాయికి విస్తరిస్తున్నామని, స్టార్టప్‌లకు, గ్రామీణ ప్రాంత యువతకు సైబర్ మద్దతు అందించేందుకు చర్యలు చేపట్టాయని అన్నారు. జోహో సంస్థ తీసుకుంటున్న గ్రామీణ అభివృద్ధి మార్గాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు. పట్టణ-గ్రామీణ మధ్య సాంకేతిక అంతరాన్ని తగ్గించాలన్న దిశగా ఇది చక్కటి ఉదాహరణ అన్నారు. డిజిటల్ పరిణామాల దృష్ట్యా డిజిటల్ ఇండియా యాక్ట్, డిపిడిపి యాక్ట్ అమలు కీలకమని పేర్కొన్నారు. ఎథికల్ హ్యాకింగ్ ఫెలోషిప్, సైబర్ హైజీన్ విద్య, ఏఐ ఆధారిత శిక్షణలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. నమ్మకం, బాధ్యత, భాగస్వామ్యం -ఇవే భవిష్యత్ సైబర్ సెక్యూరిటీకి పునాది కావాలని మంత్రి పేర్కొన్నారు. సైబర్ ముప్పులు, భద్రతలపై దేశవ్యాప్తంగా ఉన్న సీఐఎస్ఓలు, నిపుణులు, విధాన నిర్ణేతలు ఈ వేదికలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది, సైబర్ నిపుణుడు డా. పావన్ దుగ్గల్, ఎన్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యోగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏఐ ఆధారిత ముప్పు గుర్తింపు, జీరో ట్రస్ట్ ఆర్కిటెక్చర్, సప్లై చైన్ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు.

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# ఉజ్వల్ యోజనకు సబ్సిడీ కొనసాగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సబ్సిడీని ఉద్దేశించారు. దీనిని 12 భాగాలుగా చెల్లిస్తారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పిఎంజెవై) వినియోగదారులకు రూ. 12 వేల సబ్సీడీని కొనసాగించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. భారతదేశం అంతటా శుభ్రమైన వంట గ్యాస్ నిరంతరం వినియోగించుకునేలా ప్రోత్సహించడం ద్వారా లబ్దిదారులకు ఎల్ పిజి కనెక్షన్లు మరింత చౌకగా అందించడమే ఈ సబ్సిడీ లక్ష్యం. మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సబ్సిడీలను అందించనున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వశాఖ తెలిపింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసిఎల్) భారత పెట్రోలియం కార్పొరేషన్ (బిపిసిఎల్) హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ( హెచ్ పిసిఎల్) మధ్య పంపిణీ చేస్తుంది. అంతర్జాతీయంగా చమురు ధరల్లో మార్పుల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పిండడం, ప్రభుత్వ రంగ చమురు కంపెనీలకు మద్దతు ఇవ్వడం ఈ నిర్ణయం లక్ష్యం అని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. చమురు, గ్యాస్ రంగాల్లో అనిశ్చితి కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మధ్యతరగతికి వంటగ్యాస్ అందుబాటులో ఉండేలా చూడడం కోసం, రూ. 30 వేల కోట్ల సబ్సిడీ ఆమోదించినట్లు తెలిపారు అశ్విని వైష్ణవ్ .ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన (పిఎంయువై) 2016 మే లో ప్రారంభమైంది. భారతదేశం అంతటా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, వయోజన మహిళలకు డిపాజిట్ లు లేకుండా ఎల్ పిజి కనెక్షన్లు ఇవ్వడం లక్ష్యంగా సాగుతోంది. 2025 జూలై 1 నాటికి దేశవ్యాప్తంగా 10కోట్ల 33 లక్షల ఎంఎంయువై కనెక్షన్లు పంపిణీ చేశారు. ఉజ్వల యోజన సబ్సిడీ కొనసాగించడం వల్ల వినియోగదారుడు ఎటువంటి డిపాజిట్ లేకుండానే ఎల్ పిజి కనెక్షన్ అందుకుంటాడు. అంతేకాదు, సిలెండర్, ప్రెషర్ రెగ్యులేటర్, సేఫ్టీ హెూస్, డమెస్టిక్ గ్యాస్ కన్స్యూమర్ కార్డు బుక్ లెట్ అందించడంతో పాటు ఇన్ స్టలేషన్ చార్జీలకోసం సెక్యూరిటీ డిపాజిట్ ను కవర్ చేస్తుంది. ఉజ్వల 2.0 పథకం కింద వినియోగదారుడు తన మొదటి స్టవ్, రీఫిల్ కూడా ఉచితంగా పొందుతారు. అంతర్జాతీయ ఎల్ పిజి ధరల అస్థిరత నుంచి ఉజ్వల్ యోజన వినియోగదారులను కాపాడేందుకు, క్రమబద్ధీకరించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2022 మేలో లక్ష సబ్సిడీని ప్రవేశపెట్టింది. సంవత్సరానికి 12 రీఫిల్ లకు 14.2 కిలోల సిలెండన్ ను కేవలం 200 రూపాయలకే అందిస్తుంది. ఈ సబ్సిడీని 2023 అక్టోబర్ లో రూ. 300 కు పెంచారు. ఉజ్వల యోజన లబ్దిదారులలో ఎల్ పిజి సగటు తలసరి వినియోగం (పిసిసి) క్రమంగా పెరిగింది. 2019-20లో మూడు రీఫిళ్లనుంచి 2022.23లో సగటు వినియోగం 3.68 కి పెరిగింది. 2024-25లో సుమారు 4.47 రీఫిల్ లకు చేరింది. ఇది వంటగ్యాస్ వినియోగంలో మహిళలు చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబిస్తోంది.

# భారీ వర్షాలతో నగరంలో ఇక్కట్లు

(మొదటి పేజీ తరువాయి)

కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

# 11న బిజెపిలోకి గువ్వల బాలరాజు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. అయితే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్‌తో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయ పడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే అచ్చంపేట బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో భేటీ అయ్యారు. తార్నాకలోని నివాసంలో ఆయన సమావేశమయ్యారు. ఇటీవలే గువ్వల బాలరాజు భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేశారు. 11న ఆయన భాజపాలో చేరనున్నారు.

## ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి ప్రారంభించాలి


**• పనులు ఆగిపోవడంతో ఎత్తిపోతలకు ఏటా రూ.750 కోట్లు**

**• అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష**



**హైదరాబాద్,ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** ఎస్-ఎల్‌బీసీ సొరంగం పనులను తిరిగి త్వరగా ప్రారంభించాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిఆదేశించారు. అవసరమైన అనుమతులపై త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహిస్తారని చెప్పారు. శుక్రవారం నీటిపారుదశాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మూడు దశాబ్దాల తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలు జరుగుతున్నట్లు- చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ సిఫార్సు లతో తిరిగి పనులు మొదలుపెట్టాలి. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మీ పనికే నిలిచిపోవడం దురదృష్టకరం అన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి కానందున ఎత్తిపోతలకు ఏటా రూ. 750 కోట్లు- ఖర్చవుతోంది. అత్యాధునిక సాంకేతికతతో ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్జీఆర్ఐ సర్వేతో భూగర్భం కి.మీ దిగువ వరకు మ్యాపింగ్ చేయొచ్చన్నారు. కచ్చితమైన ప్రణాళిక కోసం లైడార్ సర్వే కూడా చేస్తాం. నాణ్యతలో రాజీపడకుండా మంత్రివర్గం ఆమోదించిన అంచనాతో ప్రాజెక్టు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మరోవైపు ఎస్ఎల్‌బీసీ సొరంగానికి హెలికాప్టర్‌తో మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రూ. 2.36 కోట్లతో నామినేషన్ పద్ధతిన ఎన్జీఆర్‌ఐకి పనులు అప్పగించింది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో జరిగిన ప్రమాదం తర్వాత అక్కడ పనులు ఆగిపోయాయి. దీంతో ఆ పనులను పునః ప్రారంభించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సొరంగంలో ప్రమాదం తర్వాత నిపుణుల కమిటీ- సిఫార్సులతో పనులు తిరిగి మొదలు పెట్టాలని ఉత్తమ్ అన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టు 9 కి.మి పనికే ఆగిపోవడం దురదృష్టకరం. ఎస్ఎల్‌బిసి పూర్తి కాకపోవడంతో ఎత్తిపోతలకు రూ. 750 కోట్లు- ఖర్చవుతోంది. అందుకే అత్యాధునిక సాంకేతికతతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు**

**హన్మకొండ ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ఆగస్ట్ 11 మరియు18వ తేదీలలో నిర్వహించ నున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1328 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో 96214 బాలురు, 99954 బాలికలు , మొత్తం 196168 విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. వారందరికీ ఆరోగ్య సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఒక సంవత్సరము వయసు నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని తెలిపారు. పిల్లలలో నులిపురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, సిడిపిఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎన్జీవోస్ మొదలగువారు ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. ఆల్బెండజోల్ టాబ్లెట్స్ తీసుకోవడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు ఒకవేళ సమస్యలు వచ్చినా వెంటనే సంబంధిత వైద్యాధికారి సిబ్బంది ద్వారా సేవలందిస్తామ ని తెలిపినారు. డిప్యూటీ డిఎంహెచ్వోలు డా. ప్రకాష్, డా. కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పైడిపెల్లి గ్రామ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నాగుల కిరణ్



**పరకాల, ఆగస్టు 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలం పైడిపల్లి గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి (కాంటెస్టెడ్ ఎమ్మెల్యే) ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం వచ్చేంతవరకు బీసీలంతా ఐక్యంగా పోరాడాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీని ముఖ్యమంత్రి చేసేంతవరకు ప్రతి బీసీ బిడ్డ ఒక సైనికుడిలా పని చేయాలని మనమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు పోవాలని అన్నారు.గ్రామ కమిటీ అధ్యక్షులు:- నాగుల కిరణ్ ఉపాధ్యక్షులు-: మునిగంటి సుమన్ కార్యదర్శి-: ఆడికిల రాజేందర్ కోశాధికారి:- దోమల కుమార్ నాగుల మొగిలి రజినీకాంత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్‌పిలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**• నగర మేయర్ గుండు సుధారాణి**


**• కమిషనర్‌తో కలిసి ఆర్ పి లకు మొక్కలు అందజేసిన చేసిన మేయర్**



**హన్మకొండ ఆగస్టు 08 (పిసిడబ్ల్యు న్యూస్):** గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్ పి (రిసోర్స్ పర్సన్ ) లు ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో మెప్మాకు చెందిన ఆర్ పి లకు మొక్కల అందజేత కార్యక్రమానికి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని మైదాన ప్రాంతాలు, ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటడమే కాకుండా ఇండ్లలో కూడా మొక్కలు నాటాలని కోరుతూ ప్రతి ఇంటికి 6 మొక్కలను అంద జేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పెంచి నాటకుండా వృధాగా వదిలేస్తే కమిషనర్ చర్యలు తీసుకుంటారని రిసోర్స్ పర్సన్ లు, స్వయం సహాయక బృంద సభ్యురాలు మొక్కలను వృధాగా పడవేయ కుండా కచ్చితంగా నాటేలా చూడాలని, నగరాలలో కుండీలలో మొక్కలు పెంచే సాంప్రదాయం మొదలైం దని, కుండీలలో కూడా మొక్కలను పెంచవచ్చునని, ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రజలు కోరిన మేరకు ఔషధ, పండ్ల మొక్కలను అంద జేయాలని నగర పరిధిలోని అన్ని నియోజక వర్గాలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించి పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. పార్కులను, బండ్ లను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇక డోర్ టు డోర్ (హోమ్ సైడ్) మొక్కల పంపిణీ కార్యక్రమం మిగిలిందని ఇట్టి కార్యక్రమాన్ని ఆర్పీలు విజయవంతంగా పూర్తి చేసినట్లయితే వన మహోత్సవ కార్యక్రమం నగరంలో విజయవంతం అవుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేలా ప్రతి గృహానికి బల్దియా నుండి మొక్కలను అందజేయడం జరుగుతుందని, సోమవారం నుండి ప్రతి వార్డులో కార్యక్రమాలు ఏర్పాటు చేసి మొక్కలను అందజేయా లని, ప్రతి ఇంటికి మొక్కలను అందజేసే కార్యక్రమం లో ఆర్పీలది ప్రత్యేక బాధ్యత అని, సానిటేషన్ హార్టికల్చర్ విభాగాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ స్థానిక కార్పొరేటర్ సహకారంతో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోన, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, టి ఎం సి రమేష్, సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తాసిల్దారుపై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు.

**• కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ లక్ష్మణ్ నాయక్.**



**కురవి, ఆగస్టు 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం తహసిల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అకస్మికంగా తనిఖీలు నిర్వహించగా చదువుకుంటున్న విద్యార్థుని గ్యాప్ సర్టిఫికెట్లకు ఇవ్వకుండా 20 రోజులు గా రెవెన్యూ కార్యాలయ చుట్టూ తిప్పుకుంటూ మాట్లాడే ప్రవర్తన మంచిగా లేదని విద్యార్థితోని వచ్చిన వ్యక్తులతో ప్రభుత్వ రెవెన్యూ అధికారి మాట్లాడే తీరును మార్చుకోవాలన్నారు.అడుగుతే నేను సంతకం చెయ్యను అంటూ నిరాకరిస్తున్న నిర్లక్ష్యానికి పాల్పడుతున్న అధికారిపై మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ లక్ష్మణ్ నాయక్ అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో వారి వెంటనే రెవెన్యూ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే సంబంధించిన అధికారికి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయంలో మండలంలో చదువుకుంటున్న విద్యార్థిని,విద్యార్థుల పట్ల రెవెన్యూ అధికారి మాట్లాడే విధానాలు మార్చుకోవాలని లేకపోతే కొరివి రెవెన్యూ కార్యాలయం నుండి సస్పెండ్ చేయాలి విద్యార్థుల సర్టిఫికెట్ల నిర్లక్ష్యం చేస్తున్న అధికారులను వెంటనే కార్యాలయం నుంచి బదిలీ చేయాలని కోరుతున్నామని అన్నారు. సర్టిఫికెట్లు సంబంధించిన కులం, ఆదాయం,గ్యాబ్,సర్టిఫికెట్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ ను కోరుతూ వీరిపై చర్య తీసుకోపోకపోతే జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తానని బానోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు.

# రాహుల్ గాంధీ విమర్శించే స్థాయి మాలోత్ కవితది కాదు


**• మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ఫైర్..**

**మహబూబాబాద్ ఆగస్టు 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం మాజీ ఎంపీ మాలోత్ కవిత రాహుల్ గాంధీ, బీసీ రిజర్వేషన్ పై చేసిన విమర్శలను తిప్పి కొట్టిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పై బిఆర్ఎస్ పార్టీ, కవిత వైఖరి ఏంటో స్పష్టం చేయాలి.బీసీల మీద వల్లమాలిన ప్రేమ చూపిస్తున్న మీరు, మీ 10 సంవత్సరాల పాలనలో 35 శాతం ఉన్నటువంటి రిజర్వేషన్లను 23 శాతానికి ఎందుకు తగ్గించారు.మేము చిత్తశుద్ధితో బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చి ఆ మాటకు కట్టుబడి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేశాం, దానికి సహకరించాల్సింది పోయి మా మీద విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం.బీసీ రిజర్వేషన్ పైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుకూలంగా ఉంది కాబట్టే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపిస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎంపీలు మరియు ఇతర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు బీసీ రిజర్వేషన్ బిల్లును పాస్ చేయించాలని మా నాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంట్ లో ధర్నా చేస్తున్నాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాహుల్ గాంధీ రాలేదు అని వారిపై ఇష్టం వచ్చినట్టు కవిత మాట్లాడడం సరైన పద్ధతి కాదు.జార్ఖండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూసోరెన్ మరణించగా వారి అంత్యక్రియలకు హాజరై రాహుల్ గాంధీ రాలేకపోయాడు, దీన్ని కవిత రాజకీయం చేయడం బాధాకరం.రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రం లో బీసీ రిజర్వేషన్ చేయడమే కాకుండా దేశవ్యాప్తంగా ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు.కవిత నీకు చిత్తశుద్ధి ఉంటే మీ బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే, బీసీలపై ప్రేమ ఉంటే కులగణన చేస్తానన్న ప్రధాని మోడీను ప్రశ్నించు. కవిత గతం ఏంటో తెలుసుకోవాలి.రాహుల్



గాంధీ కుటుంబం నానమ్మ,తండ్రి నాటి నుండి కుటుంబం మొత్తం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ దేశం కోసం పనిచేస్తున్నారు. ఆ కాంగ్రెస్ పార్టీ పుణ్యమా మీ నాన్న రెడ్యానాయక్ సర్పంచ్, ఎంపీపీ, ఐదుసార్లు ఎమ్మెల్యే ఒకసారి మంత్రి, నువ్వు ఎమ్మెల్యే అయినావు అంటే అది కాంగ్రెస్ పార్టీ పుణ్యం, కాంగ్రెస్ పార్టీ లేకుంటే మీ రాజకీయ జీవితమే లేదు.కవిత వారి తండ్రి రెడ్యానాయక్ స్వార్థం కోసం వారి ఆస్తులను కాపాడుకొనికి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కవిత నువ్వు మీ తండ్రి కాంగ్రెస్ పార్టీ లో టికెట్ కోసం ప్రయత్నించారనే విషయం మర్చిపోకు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ పై మీ బిఆర్ఎస్ పార్టీ స్పష్టత ఇవ్వాలి,మల్లొకసారి కవిత ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు ముస్తాబవుతున్న పటాన్ చెరువు పట్టణం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు కార్పొరేటర్, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్త మెట్టు కుమార్ యాదవ్, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు ముస్తాబవుతున్న పటాన్ చెరువు పట్టణం.మరో వారం రోజుల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాల సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ ధర్మకర్త, పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో శ్రీ కృష్ణ జన్మాష్టమి కి సంబంధించిన భారీ కటౌట్లను, లైటింగ్ తో కూడిన ముఖ ద్వారాలను ఏర్పాటు చేయిస్తున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న కృష్ణాష్టమి శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం, పట్టణంలోని ప్రధాన కూడళ్ళ వద్ద శ్రీకృష్ణుని ఉదంతాలను తెలియజేసేలా కటౌట్లు, ఎల్ఈడీ లైట్లతో కూడిన ముఖద్వారాలను ఏర్పాటు చేయిస్తున్నామని తెలియజేశారు.

# వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



**మహబూబాబాద్ ఆగస్టు 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మేనకాశంతన్ రామరాజు నివాసంలో జరిగిన వరలక్ష్మి వ్రతంలో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్, ఎమ్మెల్యే సతీమణి ఉమామురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. పూలు, పసుపు, కుంకుమలతో అమ్మవారి ఆశీర్వాదం అందుకున్నారు. ఈసందర్భంగా ఉమామురళీ నాయక్ మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం చేసుకోవడం అనాదిగా వచ్చే ఆచారమన్నారు.వరాలిచ్చే దేవతగా,తమ పసుపుకుంకుములు బాగుండాలని ప్రతి స్త్రీ చేసే వ్రతమే వరలక్ష్మి వ్రతనని అన్నది. ఈ వ్రతం ప్రతి స్త్రీ జీవితంలో ముఖ్య గట్టమన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, బిసి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్‌ను పరామర్శించిన సీనియర్ పాత్రికేయులు రమణ...



**కోరుట్ల,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు టైగర్ అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి, కోరుట్ల సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ కెరటం దినపత్రిక జిల్లా ప్రతినిధి మిట్టపెల్లి రమణ శుక్రవారం ఆయనను పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోని, సకాలంలో మందులు వాడాలని సూచించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు మిట్టపెల్లి రమణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో అవమానాలకు ఎదురొడ్డి కర్తవ్యం నెరవేరుస్తూ, జీతం లేని ఉద్యోగిగా సమాజ సేవకు అంకితమవుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరారు. సాటి జర్నలిస్టులు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు సాగాలని, సమాజంలో జర్నలిస్టుల సంఘటిత శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. అర్హులైన నిరుపేద జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రభుత్వం తరపున ఇండ్లు మంజూరు అయ్యే విధంగా స్థానిక ప్రజాప్రతి నిధులు, రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని కోరారు. తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు టైగర్ అలీ నవాబ్ ను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## చిట్యాలలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.**




**చిట్యాల,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం మంజూరు అయినా ప్రారంభం చేయడంలో,అధికారులుపూర్తిగా విఫలం అయ్యారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నఅగ్నిమాపక కేంద్రం టేకుమట్ల చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు సుమారు 50 కిలోమీటర్ల దూరం ఉందని, సుదూర దూరం ఉందని అగ్నమాపక శకటం వచ్చే సరికి ఈ మూడు మండలాల్లో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే భారీ నష్టం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.టేకుమట్ల మండల కేంద్రంలోని మారుతి ఫ్యాషన్స్ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరుగగా,సుమారు 2గంటలకు అగ్నిమాపక శకటం వచ్చిందని,చిట్యాలలో ఉంటే సకాలంలో వచ్చి ఉండేదని, అంత భారీ నష్టం జరుగకపోయేదని అన్నారు. ఇకనైనా , అధికారులు స్పందించి చిట్యాలలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్,బిజెపి నాయకుల వైఖరి శవాలపై పేలాలు ఏరుకున్నట్టున్నది...

**ఈ ప్రభుత్వం పేదల పక్షపాతి,ఎవ్వరికీ ఇబ్బందులు కలుగనీయం**

**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ 2021 ప్రకారం నోటీసులు జారీ చేశారు**

**ఎన్వోసి పేరుతో భూసేకరణ అయిన భూమిని కూడా అమ్ముకున్నోళ్లను బయటకు లాగుతాం**

**మోసపోయి కొనుక్కున్న పేదలను కూడా కాపాడుకుంటాం**

**హస్నాపురం కాలనీ,బతుకమ్మ కాలనీ సందర్శించి వారికి పూర్తి భరోసా కల్పించిన సుడా చైర్మన్...**



**కరీంనగర్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** మానేర్ డ్యామ్ కట్ట దగ్గర్లోని హస్నాపురం కాలనీ మరియు బతుకమ్మ కాలనీ ప్రాంతాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి వాస్తవాలను వారికి తెలియజేసి వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టుల భద్రతకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2021 సంవత్సరంలో డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ తీసుకురావడం వల్ల నిబంధనలు కఠినతరం చేశారని దానిలో భాగంగానే సెంట్రల్ వాటర్ కమిషన్ డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ ఏర్పాటు చేసి వారి ద్వారా పరిశీలన చేపించి 200 మీటర్ల లోపల నిర్మాణం చేసుకున్న వారికి ఇరిగేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయడం




జరిగిందని ఇదేదో రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్,బిజెపి నాయకుల వైఖరి శవాల మీద పేలాలు ఏరుకున్నట్టున్నదని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.అన్నీ తెలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హైడ్రా,కాడ్రా అని బుల్డోజర్లు ఆపుతామని ఏదో జరిగిపోతున్నట్టు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.భూసేకరణ జరిగిన క్రమంలో ఆయా సర్వే నంబర్లలో మిగిలిన కొంత భూమికి ఎన్వోసి తీసుకొని భూసేకరణ జరిగిన భూమిని కూడా అమ్ముకున్న వారిని బయటకు లాగుతామని దానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకరించాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎక్కడా అన్యాయం జరుగదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసినట్టు కాదనీ నియోజకవర్గానికి ఏడాదికి 3500 ఇండ్లిచ్చి పేదలను ఆదుకొనే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కొట్టె ప్రభాకర్ స్థానికులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్...

**● 50 మందికి రూ13.52 లక్షలు మంజూరు**

**● బెజ్జంకిలో చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి ● ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే సహాయం నిరుపేదల పాలిట వరం లాంటిదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.**



**బెజ్జంకి,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం బెజ్జంకి మండలంలో మండలానికి చెందిన 50 మందికి 13,52,000 రూపాయలు విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రైవేటు ఆసుపత్రుల్లో అయితే చికిత్సలు చేయించుకున్న వారికి ప్రభుత్వ పరంగా సాయం అందించడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించే సాయం నిరుపేదల ఐద్య ఖర్చులను కొంతమేరకు తీర్చగలుగుతుందని అని చెప్పారు. అంతేకాకుండా ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షలు వెచ్చించి ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఓసీ ల ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని డాక్టర్ సత్యనారాయణ చెప్పారు. ఆపరేషన్లకు అయ్యే ఖర్చును రాష్ట్రప్రభుత్వమే భరిస్తూ పేదలకు నిమ్స్ హాస్పిటల్ లో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 18 విడతల్లో చెక్కులు పంపిణీ



చేశామని ఆయన వివరించారు.బీఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని ఆ పార్టీ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండదండలు అందించాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ మద్దతు తెలపాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు జెల్ల ప్రభాకర్,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరం సంతోష్, పులి సంతోష్, శ్రీకాంత్, చెప్యాల శ్రీనివాస్ తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ కింద సాయం మరింత సరళం...

**● 125 మందికి రూ 33.52 లక్షలు మంజూరు ● ఇల్లంతకుంటలో చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి.**



**ఇల్లంతకుంట,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్) కింద సహాయం పొందడాన్ని ప్రభుత్వం మరింత సరళ తరం చేసిందని మన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 125 మందికి 33,52,000 రూపాయలు విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం పొందడం గగనంగా మారిందని, దీంతో ప్రజలు సాయం కోసం ఎదురుచూస్తూ విసిగివేసారి పోయారన్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురు కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు. దీంతో క్యాంపు కార్యాలయంలో సమర్పించిన అర్జీలను సత్వరమే ఆన్లైన్ చేయడం ద్వారా త్వరితగతిన ఆర్థిక సహాయం పొందే అవకాశం కలిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో 18 విడతలుగా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించినట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. టిఆర్ఎస్ పాలనలో ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని ఆ పార్టీ నాయకులు ఇప్పుడు కాంగ్రెస్



ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండదండలు అందించాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ మద్దతు తెలపాలని ఆయన కోరారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, పసుల వెంకటి, చిట్టి ఆనంద రెడ్డి తోపాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పథకాలతో ప్రతిపక్షాలు బెంబేలు...

**- అక్కసుతోనే విమర్శలు**

**- చెక్కుల పంపిణీలో నిప్పులు చెరిగిన కవ్వంపల్లి.**



**తిమ్మాపూర్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):**గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరును చూసి ప్రతిపక్షాలు బెంబేలెత్తిపో తున్నాయని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 148 మంది లబ్ధిదారులకు 42 లక్షల 17 వేల రూపాయల విలువ గల చెక్కుల తోపాటు మరో 18 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు ఇప్పించలేని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం చూసి అక్కసుతోనే విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను కూడా మెచ్చుకోలేని కుసంస్కారులని తీవ్ర స్థాయిలో ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తమ వైఖరి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. ఎవరెన్ని విమర్శలు చేసినా పేదలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాలను






తమదైన పంథాలో అమలు చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గతంలో మాదిరిగా కాకుండా దరఖాస్తు చేసిన నిర్ణీత గడువులోగా సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందిస్తున్నామని సత్యనారాయణ చెప్పారు.గతంలో సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న వారు సహాయాల కోసం చాలా కాలం ఎదురుచూసి వచ్చేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితి కాకుండా సత్వరమే ఆర్థిక సహాయాలు అందజేస్తున్నామని ఆయన వివరించారు. అంతేకాకుండా గత బీఆర్ఎస్ హయాంలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ఆర్థిక సహాయం మంజూరు చేయిస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మెనపల్లి శ్రీనివాసరావు, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,గోగూరి నరసింహారెడ్డి, గొట్టిముక్కల సంపత్ రెడ్డి, బుదారపు శ్రీనివాస్,మాచర్ల అంజయ్య గౌడ్, పోలు రాము, రమేష్, ముప్పిడి సంపత్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, ఎలక రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆశిక్ పాషా, గుంట మల్లేశం, మార్క నరసయ్య, బండారు పల్లి లక్ష్మారెడ్డి, వరాల అనిల్, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ కింద రూ.1.92 కోట్ల సాయం...

- మానకొండూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...





**మానకొండూర్,ఆగస్టు08(పీఏసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 17, 18వ విడతల్లో మానకొండూర్ నియోజకవర్గానికి కోటి 92 లక్షల 73 వేల 700 రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూరు మండలానికి 208 మందికి లబ్ధిదారులకు 55 లక్షల 99 వేలు, శంకరపట్నం మండలానికి చెందిన 109 మందికి 28,80,500 రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి చెందిన 148 మందికి 42,17,000 రూపాయలు, గన్నేరువరం మండలానికి చెందిన 70 మందికి 18,73,000 రూపాయలు, బెజ్జంకి మండలానికి చెందిన 50 మందికి 13,52,000 రూపాయలు, ఇల్లంతకుంట మండలానికి చెందిన 125 మందికి 33,52,000 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు. అందులో భాగంగానే వీటిని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. మానకొండూర్ నియోజకవర్గ నుంచి ఇప్పటివరకు 6,837 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని ఎమ్మెల్యే చెప్పారు. వీటిలో ఇప్పటి వరకు 75 శాతం మేరకు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం మంజూరైనట్టు ఆయన వివరించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి నుంచి సాయం అందించే ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమలరెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, తాళ్లపల్లి నరేష్, కొండ్ర సురేష్,మడుపు ప్రేమ్ కుమార్, గొల్లెన కొమరయ్య, మహేందర్, సహదేవ్, నాగిశెట్టి రాజయ్య, సాయిరి దేవయ్య, దూలం వీరస్వామి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ విచారణకు హాజరైన బోయినపల్లి ప్రవీణ్ రావు...


- ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ విచారణకు అప్పగించాలి..
- బీజేపీ కరీంనగర్ పార్లమెంటరీ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు...





**కరీంనగర్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి శుక్రవారం రోజున హైదరాబాద్ లో సిట్ పోలీసుల విచారణకు బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ నిమిత్తం పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు ప్రవీణ్ రావు సమాధానం ఇచ్చారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం సిట్ విచారణకు హాజరయ్యారు. గత కెసిఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేయడం దుర్మార్గమన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుకునే సంభాషణలను సైతం రికార్డు చేసిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ సర్కార్ దేనని ప్రవీణ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. తీవ్రమైన ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నెలల తరబడి సాగదీస్తోందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించేదాకా విడిచిపెట్టమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# హుజురాబాద్ ఆర్టీఐ కమిటీ అధ్యక్షుడిగా పల్లె సతీష్ గౌడ్ నియామకం...




**హుజురాబాద్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలానికి చెందిన పల్లె సతీష్ గౌడ్ సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) సాధన కమిటీ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేందుకు సహాయం చేయడమే ఈ కమిటీ లక్ష్యం. ముఖ్యంగా సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేస్తామని కమిటీ తెలిపింది.తన నియామకం పట్ల సతీష్ గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సురా స్రవంతి, మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి వద్దు.. ఆరోగ్యం ముద్దు!

## పట్టణంలో విస్తృతంగా సామాజిక కార్యకర్త వేణుగోపాల్ ప్రచారం.







**హుజురాబాద్,ఆగస్ట్08(పీసీడబ్ల్యూ న్యూస్):** గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అంటూ హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ శుక్రవారం పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గంజాయి వద్దు ఆరోగ్యం వద్దు ఆ అనే బోర్డును తన మెడలో వేసుకుని సబ్ రిజిస్టర్ ఆఫీసు ఎస్సార్ ఆసుపత్రి ఏరియా, భరత్ పంప్ ఏరియా, సిరసపల్లి క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు గ్రహీత నలుబాల వేణుగోపాల్ మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని కోరారు. డ్రగ్స్, గంజాయి ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రంలోకి రాకుండా సమూలంగా అరికట్టాలన్నారు. డ్రగ్స్, నిషేధిత మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, అందుకు అనుగుణంగా ఇటీవల ఉక్కు పాదం మోపుతోందని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడే వైద్య విద్యను అభ్యసిస్తున్న మెడికోలు గంజాయి మత్తులో తూలుతూ గంజాయినీ సేవించడం ఎంతో బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రమక్రమంగా గంజాయి వినియోగం ఇటీవల పెరుగుతున్నట్లు మీడియా ద్వారా తెలుస్తుందని ఇప్పటికైనా పోలీస్ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని వేణుగోపాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి రమేష్, మడుగు రమేష్, కారంకంటి రవీందర్, ఆదిమూలము అజయ్, కొల్లూరి ఆనంద్, పరకాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ జీనియస్ స్కూల్లో ముందస్తు రక్షాబంధన్, వరలక్ష్మీ వ్రతం వేడుకలు...







**హుజురాబాద్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణం లోని అల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో శుక్రవారం రోజున ముందస్తు రక్షాబంధన్ పండుగను అలాగే వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి సోదర, సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, పరస్పర రక్షణ భావాన్ని చాటిచెప్పారు. అలాగే వరలక్ష్మీ వ్రతం సందర్భంగా బాలికలు సాంప్రదాయ వస్త్రధారణలో లక్ష్మి ,అమ్మవారి వేషధారణలో పాల్గొని పూజా కార్యక్రమాలు చేశారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగించేలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగని తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకుంటామని, తన పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు సోదరి సోదర భావం కలిగేలా క్రమశిక్షణతో మెలుగుతారని అలాగే కేవలం మన సొంత వారితోనే కాకుండా అందరితో సోదర భావంతో మెలగాలని అప్పుడే మన భారతీయ సాంప్రదాయ విలువలతో మరింత ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో ఘనంగా గద్దర్ రెండో వర్ధంతి సభ

- పాల్గొన్న ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల...





**హుజూరాబాద్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా యుద్ధనౌక, ప్రజాయుధగాయకుడు గద్దర్ రెండో వర్ధంతి సభను హుజూరాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా గద్దర్ కుమార్తె, తెలంగాణ సాంస్కృతిక చైర్మన్ వెన్నెల అక్క హాజరయ్యారు. ఆమెకు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,ఖలీద్ హుస్సేన్ సొల్లు దశరథం, కిరణ్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్ గౌడ్, ఉప్పు శ్రీనివాస్, బీఆర్ గౌడ్, సొల్లు సునీత, మల్లేశ్వరి, సాదిక్, రియాజ్, కొలుగురి శ్రీనివాస్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఉపేందర్, సంపంగి సాయికుమార్ తదితరులు వెన్నెల అక్కకు పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ, తన తండ్రి గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం గద్దర్ చివరి శ్వాస వరకు పోరాడారని, ఆయన స్ఫూర్తితో తాను కూడా అదే బాటలో పయనిస్తానని వెన్నెల అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జమీయతే ఉల్మా రామడుగు గంగాధర మండల కమిటీ అధ్యక్షుడిగా హాఫీజ్ షేక్ అబ్దుల్ మజీద్ ఎన్నిక...



**రామడుగు,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గుండి గ్రామంలోని జామా మజీద్ లో కరీంనగర్ జమీయతే ఉల్మా వారు వచ్చి మజీద్ కమిటీ మండల ఏర్పాటు చేశారు. రామడుగు గంగాధర రెండు మండల అధ్యక్షులుగా రామడుగు జామ మజీద్ ఇమామ్ కాజీ అయినా హాఫీజ్ షేక్ అబ్దుల్ మజీద్ ను ఎన్నుకోవడం జరిగింది.ముఖ్యఅతిథిగా హజరత్ యూనిస్ ల్ ఖస్మి జనరల్ సెక్రెటరీ ముక్తి సాదిక్ హుస్సేన్ ఇమామి మజీద్ కౌసర్ కాజి న్ హఫీజ్ మహమ్మద్ రిజ్వాన్ సహబ్ సాహబ్ మొహమ్మద్ ఇస్తియాక్ అబ్దుల్ వహీద్ రెండు మండలాల మజీద్ కమిటీ మెంబర్స్ ఇమాములు పాల్గొన్నారు.

# పటాన్ చెరువులో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు.







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** సామాజిక సమానత్వం కోసం శక్తివంతంగా పోరాడిన ప్రజల యోధుడు పండుగ సాయన్న గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్.పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు నిర్వహించబడింది. ఈ వేడుకలో ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ పండుగ సాయన్న నాటి దొరల పాలనను ధైర్యంగా ఎదిరించి, ప్రజల హక్కుల కోసం పోరాడిన వీరుడు. ఆయనను 'తెలంగాణ రాబిన్ హుడ్', 'బహుజన బందూక్'గా గౌరవించడం గర్వకారణం. ఆయన జీవితం యువతకు ప్రేరణగా నిలవాలి. అనంతరం సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎట్టయ్య, మాజీ అధ్యక్షులు కుమార్, సత్యయ్య, మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వలిగొండలో రాఖీ దుకాణాల సందడి .

**వలిగొండ ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** వలిగొండలోని రాఖీ దుకాణాల దగ్గర కస్టమర్లు వివిధ గ్రామాల నుండి రాఖీ కొనుగోలు చేయడం కోసం భారీగా జనాలు ఉన్నారు అన్నదమ్ములకు అక్క చెల్లెలకు ఈ రక్షాబంధన్ కట్టడం కోసం వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి సొంత ఇళ్ళకి బయలుదేరుతున్నారు నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనమందరం దేశానికి రక్ష అనే నినాదంతో మహిళలు విద్యార్థులు ఐక్యంతో ప్రేమకు అనురాగాలుగా పంచేదే ఈ రాఖీ పండుగని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# సన్‌షైన్ స్కూల్, పెగడపల్లిలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహణ

**పెగడపల్లి,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** సోదర సోదరీల బంధాన్ని గుర్తుచేసే రాఖీ పండుగను విద్యార్థులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో గల సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా, హర్షోల్లాసంగా నిర్వహించబడ్డాయి. భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన అన్నా – చెల్లెలు మధ్య బంధాన్ని ప్రతిబింబించే ఈ పర్వదినాన్ని, పాఠశాల యాజమాన్యం అందమైన భావోద్వేగంతో విద్యార్థులకు సజీవంగా అనుభవింపజేసింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ రాఖీ పండుగకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. "రాఖీ కేవలం ఒక నూలు కాదు... అది ప్రేమ, భద్రత, గౌరవం, బాధ్యతలకు సంకేతం. ప్రతి సోదరుడు తన చెల్లెలిని రక్షించే బాధ్యతను గుర్తుంచుకోవాలి. అలాగే ప్రతి చెల్లెలు తన అన్నకు ప్రేమను, విశ్వాసాన్ని కలిగించే బంధాన్ని నిలుపుకోవాలి," అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఇటువంటి పర్వదినాలు పిల్లల్లో భావోద్వేగాలను, సంస్కారాలను పెంపొందిస్తాయని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు అందరూ సంప్రదాయ వస్త్రధారణలో హాజరై, ఒక్కరికి ఒక్కరు రాఖీలు కట్టి పరస్పరంగా తమ అనుబంధాన్ని వ్యక్తపరిచారు. రాఖీ తయారీ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు,



నృత్యాలు, పాటలు, చిన్నచిన్న నాటికలు జరగడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు పిల్లలకు రాఖీ తయారీ, రాఖీ యొక్క చరిత్ర, పండుగ వెనక ఉన్న పరంపరలు, నైతిక విలువల గురించి వివరంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థి రాఖీ వేడుకలలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, తమ అన్నా-చెల్లెమ్మల మధ్య ప్రేమాభిమానాలను వ్యక్తపరిచే అవకాశాన్ని ఈ ఉత్సవం కల్పించింది.కార్యక్రమం ముగింపులో గ్రూప్ ఫోటోలు తీయడం, మరియు ఉత్సాహంతో రోజును జరుపుకోవడం జరిగింది. ఈ రాఖీ పర్వదినం విద్యార్థుల హృదయాలలో శాశ్వత జ్ఞాపకంగా నిలిచిపోయేలా చేసారు.సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ పాఠశాల విద్యార్థులలో నైతిక విలువలు, భారతీయ సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తు పౌరులను






చక్కగా తీర్చిదిద్దడంలో ముందుంటోంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం నిహారిక, నరేష్, మమత, అంజుం ,శ్రీ లక్షిత, సుప్రియా, జోష్ణ, జెస్సి ,శ్రీజ, సుమలత ,లత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# గురుపూజోత్సవం: ప్రైవేట్ గురువులకు సముచిత సత్కారం...

- **పిటిఎల్‌ఎ- గురుదక్షిణ అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ...**
- **ప్రైవేట్ గురువులని సన్మానించాలని**
- **గురుదక్షిణ కమిటీ విజయ్, పద్మ నిర్ణయం**
- **అనుభవం ప్రతిపాదిక,గురువుల ఎన్నిక**
- **మంచిర్యాల గురువులు**
- **మద్ది పద్మకు వివరాలు పంపండి.**

**మంచిర్యాల,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఏటా ఎంతో ఘనంగా జరుపుకునే గురుపూజోత్సవం సందర్భంగా, ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ (గురుదక్షిణ) ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం మరియు ఇతర సంఘాలు కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే సత్కరిస్తున్న నేపథ్యంలో, 2020 నుంచి ప్రైవేటు విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న




గురువులను గుర్తించి, వారిని సన్మానిస్తూ వస్తున్న గురుదక్షిణ సంస్థ ఈ సంవత్సరం కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించనుంది. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా ఒక బాధ్యతగా భావించి, విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించేవారు గురువులు. ముఖ్యంగా, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే గురువులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటారు. తక్కువ వేతనాలు, సమాజంలో గుర్తింపు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యల మధ్య కూడా వారు తమ వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటారు. ఇలాంటి గురువుల నిస్వార్థ సేవలను గుర్తించి, వారిని గౌరవించడం ఎంతో అవసరం.గురువుల గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే. మన దేశ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉంది. "గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్ దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః" అని మన పురాణాలు పేర్కొన్నాయి. గురువు లేనిదే మన జీవితం అసంపూర్ణం. అజ్ఞానం అనే చీకటి నుంచి జ్ఞానం అనే వెలుగులోకి మనల్ని నడిపించేవారు గురువులు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, గురువులు మనకు జీవితాన్ని ఇస్తారు.అందుకే, మంచి ర్యాలలోని ప్రైవేట్ గురువుల సేవలను గుర్తించి సత్కరించాలన్న గురుదక్షిణ కమిటీ నిర్ణయం ఎంతో అభినందనీయం. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన గురువులు తమ వివరాలను గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మకు వాట్సాప్ ద్వారా పంపగలరు. మీ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని, సీనియర్ గురువులను ఈ సత్కారానికి ఎంపిక చేయనున్నట్లు గురుదక్షిణ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, మన గురువులను గౌరవించుకుందాం.

# కుటుంబ వ్యవస్థనే భారత్ బలం...

- **నాగమల్ల సురేష్, ఏబీజీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.**

**కరీంనగర్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంలో భారత్ బలీయ శక్తిగా ఎదుగటానికి ముఖ్య కారణం కుటుంబ వ్యవస్థ అని ఏబీజీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్ తెలిపారు. స్థానిక మార్కెట్ రోడ్ లోని వెంకటేశ్వర మందిరంలో ఏబీజీపీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ కారిక్రమం నిర్వహించడం జరిగింది. నేటి యువత కలిసి ఉంటే నిలబడుతాం, నిలబడితే గెలిచేస్తాం అనే దృక్పదంతో ముందుకు సాగాలని, పాశ్చాత్య దృక్పదాలకు దూరంగా ఉండాలని తెలిపారు.రక్షా బంధన్ – ఈ 5 అంశాలు చాలా ముఖ్య మైనవి.. మన నిత్యజీవితంలో వ్యక్తులు తమ తమ ప్రయోజనాలకే పరిమితమై, సామాజిక సంబంధాలు సడలిపోతున్న ఈ కాలంలో శ్రావణ పౌర్ణమి మన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యాన్ని గుర్తుచేసే పవిత్రమైన రోజు. విదేశీ దాడులు, ఆత్మవిస్మృతి కారణంగా శతాబ్దాల పాటు మనం అస్తిత్వ పోరాటం సాగించాము. ఈ క్రమంలో సామాజిక బంధాలు బలహీనపడ్డాయి. వాటిని పునరుద్ధరించడానికి, సామరస్యాన్ని పెంపొందించడానికి రక్షా బంధన్ ఒక చక్కటి పండుగ.రక్షా బంధన్ కేవలం సోదర – సోదరీమణుల మధ్య ప్రేమానుబంధాలను బలపరచడమే కాదు, కుటుంబ విలువలను, సమాజ రక్షణ భావనను, సనాతన సంస్కృతిని కాపాడుతూ ప్రపంచ శాంతి, మానవతా అభ్యుదయానికి ప్రేరణనిస్తుంది.ఈ పండుగ ద్వారా సమాజంలో ఐక్యత, పంచ పరివర్తన అవసరాన్ని గుర్తు చేస్తుంది. 1. కుటుంబ ప్రబోధం.. కుటుంబ వ్యవస్థ మన జాతీయ జీవితానికి మూలస్తంభం. పూర్వులు ఏర్పాటు చేసిన నియమాలు అమూల్యమైనవి.పెద్దల సేవాభావం, పూర్వీకుల గొప్పతనం గురించి పిల్లలకు తెలియజేయాలి.ఇంట్లో సత్ప్రవర్తన, భోజన సమయంలో కనీసం ఒక పూట అయినా కుటుంబ సభ్యులంతా కలసి భోజనం చేయాలి.మాతృభాషను ప్రేమించి, వినియోగాన్ని ప్రోత్సహించాలి.భారతీయ వేషధారణ ఆరోగ్యానికి,





మానసిక సమతుల్యతకు మేలు చేస్తుంది.గృహాన్ని పవిత్రంగా, శాంతి కేంద్రంగా, సంస్కృతి కేంద్రంగా తీర్చిదిద్దాలి.పొదుపు అలవాటు, పేదలను ఆదుకునే మనస్తత్వం పెంపొందించాలి. 2. పర్యావరణ సంరక్షణ.. అభివృద్ధి పేరిట ప్రకృతిని దెబ్బతీయడం మానవుని భవిష్యత్తుకు ముప్పు.కోరికలను తగ్గించుకోవడం ద్వారా ప్రకృతి దోపిడీ తగ్గుతుంది.భోగవాదం హింసకు దారి తీస్తే, త్యాగం శాంతిని ఇస్తుంది.వాతావరణ మార్పులు, అడవుల నాశనం, కాలుష్యం వంటి సమస్యలు మనకే ముప్పు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి.పుట్టినరోజు వంటి సందర్భాల్లో మొక్కలు నాటి సంరక్షించాలి.ప్రకృతి మనకిచ్చిన వనరులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. 3.సమరసత.. సమాజంలో అసమానతలు, అస్పృశ్యత వంటి దురాచారాలను పూర్తిగా నిర్మూలించాలి."అస్పృశ్యత తప్పు కాకపోతే మరేదీ తప్పు కాదు" అని స్వీకరించాలి.ధర్మ గురువులు, పండితులు ప్రజలకు సమానత్వ భావనను బోధించాలి.అన్ని వర్గాల హిందువులను సంఘటితం చేయడం సంఘం లక్ష్యం.ప్రాచీన సత్యాలను కాలానుగుణంగా ప్రజలలో చేర్చే విధంగా ధర్మాచార్యులను ప్రోత్సహించాలి. 4.స్వదేశీ..విదేశీ పాలకుల అణచివేతతో భారత్ వెనుకబడినా, స్వదేశీ మార్గం ద్వారా స్వావలంబన సాధ్యమే.స్వదేశీ ఉత్పత్తులను వినియోగించడం, స్థానిక ఉత్పత్తిదారులను ప్రోత్సహించడం అవసరం.ధర ఎక్కువైనా నాణ్యత, స్వాభిమానం కోసం స్వదేశీని ఎంపిక చేసుకోవాలి.భారతీయ టెక్నాలజీ, భాష, వేషధారణ, ఆహారం, నిర్మాణాలు, హస్తకళలను అభివృద్ధి చేయాలి. 5. పౌర విధులు..మన దేశం హక్కుల కంటే విధులకు ప్రాధాన్యం ఇచ్చింది.రోడ్డు నియమాలు పాటించడం, ప్రభుత్వ విధానాలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత.కుటుంబ నియమాల్లాగే, దేశ నియమాలను కూడా స్వయంగా క్రమశిక్షణతో పాటించాలి.బాధ్యతలు నిర్వర్తించినప్పుడే హక్కులు రక్షింపబడతాయి.ఈ కారిక్రమంలో ఏబీజీపీ జిల్లా బాధ్యులు నలువలరాజేందర్ గంద్ర సత్యనారాయణ రావు,సురభి శ్రీధర్, రాపర్తి శ్రీనివాస్ తణుకు మహేష్,రామిరెడ్డి,మాణిక్యారావు లక్ష్మినారాయణ ఐలయ్య,పాత శ్రీనాథ్, దేవస్థానం అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐ కళాశాలల్లో 28 వరకు స్పాట్ ప్రవేశాలు

**మహబూబాబాద్, ఆగస్టు 08:(పి.సి.డబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలు, కొత్తగా ఏర్పడిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ చేసేందుకు ఈనెల 28 వరకు స్పాట్ ప్ర వేశాలు కల్పిస్తున్నట్లు మహబూబాబాద్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. బాబు శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు స్పాట్ లో ప్రవేశం పొందేందుకు ఆన్లైన్ https://iti.telangana.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థులు నేరుగా ఐ.టి.ఐ లకు 28 వరకు ప్రతీ రోజు ఉదయం 9గంటల నుంచి 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. 1 ఆగస్టు, 2025 వరకు విద్యార్థులకు 14 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునేటప్పుడు సంబంధిత అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. సీట్ల భర్తీ ప్రక్రియ మెరిట్, రిజర్వేషన్ ప్రాతిపదికన కేటాయించబడునని తెలిపారు. మొదటి, రెండో దపాలలో దరఖాస్తు చేసుకొని ప్రవేశం పొందని అభ్యర్థులందరు నేరుగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశానికి హాజరు కావచ్చున్నారు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న, వారందరూ వెరిఫికేషన్ అయిన కాకున్నా కూడా అడ్మిషన్ కు అర్హులని అన్నారు. జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరా లకు సెల్ నెంబర్ : 7731971811, 9491192795 ను సంప్ర దించాలన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్‌డిఆర్ అధినేత పృథ్వీరాజ్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 08:(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా ప్రారంభమైన జూబిలీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, యజమానికి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ యువ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్.వరలక్ష్మి వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా.వరలక్ష్మి వ్రతం సందర్భంగా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శ్రీ సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మిత్రుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**యాదాద్రి ఆగస్టు 08:(పి.సి.డబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాలవల్ల ఆస్పత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి నిధుల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సహకారంతో అంబోజు మచ్చగిరికి రూ,, 60.000 చెక్కును తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి,ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, ఘర్షకోట శ్రీనివాస్, సాయిని అశోక్, మోత్కూరు నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతోత్సవం కార్యక్రమం







● విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి.

● జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్...మండల తహసిల్దార్ దేవదాస్..

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమాన్ని తేదీ 08.08.2025 రోజున ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కళింగ కృష్ణ కుమార్ సభా అధ్యక్షత వహించి కార్యక్రమం ప్రారంభించి ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి గోవిందు రామ్, జిన్నారం మండల తహసిల్దార్ దేవదాస్, జిన్నారం మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హనుమంతు చేతుల మీదుగా చదువుల తల్లి సరస్వతి మాత చిత్రపటానికి పూలలంకరణ చేసి జ్యోతి ప్రజ్వల చేయడం జరిగింది, అనంతరం నూతన విద్యార్థులకు స్వాగతం కార్యక్రమం పురస్కరించుకొని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్, జిన్నారం మండల తహసిల్దార్ దేవదాస్, జిన్నారం మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హనుమంతు, కళాశాల ప్రిన్సిపల్ కళింగ కృష్ణ కుమార్, అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో అంకితభావంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే, లాంటి మరి ఎందరో మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని చదువుతూ ఉన్నత శిఖరాలకి ఎదగాలి, ఉపాధ్యాయుల, మిమ్ములను కన్న తల్లిదండ్రుల కలలని సాఫల్యం చేయడం కోసం అహర్నిశలు కష్టపడి ఏకాగ్రతతో చదివి అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకుని ఉన్నత స్థాయి అధికారులుగా ఎదిగి సమాజానికి స్ఫూర్తిగా నిలవాలన్నారు, కన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మనకు ప్రధమగు గురువులుగా భగవంతునితో సమానం అన్నారు, విద్యార్థి దశలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులను పాఠాలు బోధించి తమ తమ జీవితాలను స్ఫూర్తిదాయకంగా భవిష్యత్తుని తీర్చిదిద్దే ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది అన్నారు, విద్యార్థిని విద్యార్థులు సన్మార్గంలో ముందుకెళ్తూ తల్లిదండ్రుల భారత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా స్ఫూర్తిదాయకంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదర్శంగా నిలవాలన్నారు, అనంతరం కళాశాలలో విద్యార్థులతో మమేకమై విద్యార్థులకు పాఠాలు బోధించి మంచి సత్ఫలితాలను సాధించి జిన్నారం ప్రభుత్వ కళాశాలకు రాష్ట్రస్థాయిలోనే మంచి పేరు ప్రతిష్టలు సాధించి విద్యార్థుల విజయాలకు అహర్నిశలు తోడ్పడిన కళాశాల అధ్యాపకులు మరి విశేష కృషి వల్ల జిన్నారం ప్రభుత్వ కళాశాల నుండి ప్రిన్సిపల్ గా పదోన్నతి పై వెళుతున్న కృష్ణారావు, ఐలయ్య లను అతిధుల చేతుల మీదుగా, తోటి అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేతుల మీదుగా ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది, బదిలీపై వెళ్తున్న అధ్యాపకులు కృష్ణారావు, ఐలయ్య మాట్లాడుతూ జిన్నారం ప్రభుత్వ కళాశాల లో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని, విద్యార్థిని విద్యార్థులు మాతో మమేకమై మేం బోధించిన పాటలను విని మంచి విజయాలు సాధించినందుకు మాకు సంతోషంగా ఉందని, జిన్నారం ప్రభుత్వ కళాశాల నుండి పదోన్నతి పై వెళ్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది, మా ప్రిన్సిపల్ సహకారం తోటి అధ్యాపక బృందం సహకారం సంపూర్ణంగా లభించినందుకు గర్వపడుతున్నామన్నారు, కళాశాలను వదిలి వెళ్లాలంటే కొంచెం బాధగా ఉన్నప్పటికీ నేటి సమాజంలో పదోన్నతులు, పదవీ విరమణలు ప్రభుత్వ ఉద్యోగుల జీవితంలో సర్వసాధారణం అన్నారు,పూర్వ విద్యార్థులు అధ్యాపక బృందం బాధతో కృష్ణారావు, ఐలయ్యల కు వీడ్కోలు పలకడం జరిగింది, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన నూకల యాదగిరి కుమారుడి వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కక్కిరేణి తాజా మాజీ సర్పంచ్ పిట్ట.కృష్ణారెడ్డిటిఆర్ఎస్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం మాజీ ఉపసర్పంచ్ ముప్పిడి దయాకర్ నాయకులు కన్నెబోయిన వెంకటేశం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షకుడు అవిశ్రాంత సేవకుడు కొత్త ప్రభాకర్ రెడ్డి




**యాదాద్రి ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన విద్యుత్ శాఖ విశ్రాంత ఉద్యోగి కొత్త ప్రభాకర్ రెడ్డి 12 ఏళ్ల కిందట తను నాటిన మొక్కలను సంరక్షిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. విద్యుత్ సంస్థలో ఫోరెమెన్ పని చేస్తూ భువనగిరి కార్యాలయం నుంచి 2009లో పదవి విరమణ పొందారు. పచ్చని చెట్లుపై ఆయనకున్న మక్కువే పర్యావరణ పరిరక్షణకు ఏటా మొక్కలు నాటుతున్న ఆయన తను పనిచేసిన కార్యాలయం ఆవరణంలో పదవీ విరమణ అనంతరం ఆయన నాటిన 40 మొక్కలు నేడు వృక్షాలుగా మారాయి. దేశీయ మామిడి చెట్లకు గతేడాది పూతరాగ ప్రస్తుతం కాతకొచ్చాయి. వీటితోపాటు నాటిన వేప, కానుగా, సుభాబుల్ ,అశోక, యూకలిప్టిస్ చెట్లు ఆవరణంలో నీడ నిస్తున్నాయి. రోజు ఆయన గంటపాటు పాదులు తీయడం వాటికి ఆసరాగా ఊతకర్రలు నాటడంతోపాటు నీళ్లు పోస్తున్నారు. వేసవిలో ఖాలీసీసాలను చిన్న చెట్లకు ఏర్పాటు చేసి నీటిని నింపి డ్రిప్ పద్ధతిలో నీటిని అందిస్తున్నారు. విద్యుత్తు శాఖలో ఎన్ఎంఆర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్ రెడ్డి ఫోరెమెన్ గా పదవీ విరమణ పొందినప్పటికీ 76 ఏళ్ల వయసులో కూడా అత్యవసర సమయంలో నేటికీ పట్టణ విద్యుత్తు సిబ్బందికి సహాయ సహకారాలు అందిస్తు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి షాక్

● బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

● తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ,ప్రజల సంక్షేమాన్ని కోరే ఏకైక పార్టీ బీఆర్ఎస్

● మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్





**షాద్ నగర్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):**స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు ఆ పార్టీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు, నాయకత్వ లోపం వంటి కారణాలతో ఆ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ వైపు మలుపుతున్నారు. శుక్రవారం నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన కొడిచెర్ల శ్రీనివాస్, అప్పల యాదయ్య, కొడిచెర్ల వెంకటేష్, నీరటి యాదయ్య, ఏనుగొండ శేఖర్ లకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే పార్టీ, నిత్యం తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. అధికారాన్ని కోల్పోయినప్పటికీ కేసీఆర్ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేకపోతున్నారని, ఆయన లేని లోటు ప్రత్యక్షంగా కనిపిస్తుందని సామాన్య ప్రజలు సైతం చర్చించుకుంటున్నారని చెప్పారు. నర్సప్పగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు గులాబీ పార్టీలో చేరడం సంతోషకరమని, ఖచ్చితంగా వాళ్ళ ఎదుగుదలకు తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. గులాబీ పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలోనే మన ప్రాంతం అభివృద్ధి చెందిందని, బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, రైతుల సంక్షేమం ప్రగతి బాటలో కొనసాగిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు సంవత్సరాలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో కాంగ్రెస్ నేతలు ప్రజలకు సమాధానాలు చెప్పలేకపోతున్నారని తెలిపారు. కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం తమవంతుగా కృషి చేస్తామని, మరో మారు అంజయ్య యాదవ్ ను ఎమ్మెల్యేగా చేసి షాద్ నగర్ గడ్డపై గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, నర్సప్పగూడ గ్రామ మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, సత్యం, భూపాల్, శేఖర్, నాయకులు నటరాజ్, దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీనివాస్, కాట్న శ్రీశైలం, బచ్చలి నరసింహా, కానుగు ఆనంతయ్య, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, సంగప్ప పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

● విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



**షాద్ నగర్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** షాద్ నగర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికతో వ్యవహరించాలని విద్యుత్ శాఖ అధికారులకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు సూచించారు. శుక్రవారం షాద్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా నిర్వహించారు. నియోజకవర్గంలో ట్రాన్స్‌ఫార్మర్ల, పోల్స్,వైర్స్ కోసం కొంత మంది రైతులు ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చిందని, అందుకే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ సామాగ్రిని మంజూరు చేయించానని తెలిపారు. ఇప్పుడు మంజూరు అయిన ట్రాన్స్ఫార్మర్,విద్యుత్ సామాగ్రి తో వెంటనే సమస్యలు పరిషారమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ అయితే రిపేర్ అయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో బిగించడానికి ప్రత్యామ్నాయంగా కొన్ని ట్రాన్స్‌ఫార్మర్ లను అందుబాటులో ఉంచుకోవాలి కోరారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏర్పడితే విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండి సమస్య పరిష్కరించాలని కోరారు. సమీక్షలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య, విద్యుత్ డీఈ, ఎడిఈ,ఏఈలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి..!

● బీజేపీ తీరుపై బీసీ జేఏసీ నేతల ఆగ్రహం.!

● బీసీలకు స్థానిక సంస్థల్లో విద్య ఉద్యోగాల కొరకై 42% రిజర్వేషన్ కల్పించడానికి పార్లమెంట్‌లో చట్టం చేయాలనీ డిమాండ్!

**షాద్ నగర్,ఆగస్టు08(పీసీడబ్ల్యూ న్యూస్):** సమాజంలో 56% పైగా ఉన్న బీసీలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో బీసీలకు దక్కిన వాటా చాలా తక్కువగా ఉందని రాజకీయంగా బిసిల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనేటట్లు ఉండి మారుతున్న రాజకీయ కారణాలవల్ల కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో 42 శాతం బీసీలకు జనాభా ప్రకారం కాకుండా విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పింది దానికి అనుగుణంగానే రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపింది ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును పెట్టి పాస్ చేయాలని చెప్పింది ఇక్కడ ఉన్నటువంటి బిజెపి నాయకులు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టేటప్పుడు చప్పుడు చేయకుండా ఒప్పుకొని పార్లమెంట్లో బిల్లు పెట్టి పాస్ చేయాల్సిన సమయంలో 42 శాతం లో ముస్లింలకు 10% పోతాయి అని వితండ వాదాన్ని ముందుకు తీసుకొచ్చి బిల్లు పాస్ కాకుండా చేస్తున్నారని ఈ వంకతో బీజేపీ బీసీలకు మోసం చేస్తుందనీ బీజేపీ పార్టీ బండి సంజయ్ కిషన్ రెడ్డి రామచంద్ర రావులు వాళ్ళ అసలు రూపాన్ని బీసీ వ్యతిరేకతను చెప్పకనే చెబుతున్నారని కొన్ని ముస్లిం కులాలు మైనార్టీ కులాలను బీసీలుగా గుర్తించి మీరు పాలిస్తున్న గుజరాత్ రాజస్థాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో రిజర్వేషన్లు ఇస్తున్నారు కదా అంటే దానికి సమాధానం లేదని బిజెపి ద్వంద వైఖరిని అవలంబిస్తుందని ఈ వైఖరిని బిజెపి ఎన్డీఏ కూటమి పార్టీలు బీసీ బిల్లులు పార్లమెంటులో పెట్టి చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం 6% కూడా లేని ఓసీలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఎంతవరకు



సమంజసమని బీజేపీ పార్టీ తీరుపై బీసీ జేఏసీ నేతలు టీజీ శ్రీనివాస్ కర్ణకోట రవీంద్రనాథ్ కరుణాకర్ నక్క బాలరాజ్ నర్సింలు గౌడ్ యాదగిరి శ్రీధర్ ఎల్లోజి ప్రజా సంఘాల నాయకులు బిజిలి సత్యం తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ లైన్‌లోకి అనుపమ పరమేశ్వరన్

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. -టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్ట్స్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.

# లారెన్స్ బ్రదర్స్ బుల్లెట్ బండి




ట్యాలెంట్ పవర్‌హౌస్‌గా పేరుగాంచిన రాఘవ లారెన్స్, ఆయన తమ్ముడు ఎల్విన్ కలిసి లీడ్ రోల్స్‌లో నటించిన తాజా చిత్రం 'బుల్లెట్టు- బండి'. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహించారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై కతిరేసన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో, తెలుగు అమ్మాయి వైశాలి రాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా సినిమా మేకర్స్ శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మొదటి షాట్ నుంచే కథలోకి లాగేసే రీతిలో కట్ చేయబడింది. విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉండగా, శ్యామ్ సిఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీ-జర్ మొత్తానికి ప్రధాన హైలైట్‌గా నిలిచింది.

గతేడాది 'జిగర్తాండా డబుల్ ఎక్స్' సినిమాతో మంచి విజయాన్ని సాధించిన లారెన్స్, ఈ చిత్రంతో కూడా హిట్ కొట్టడం ఖాయమనే హైప్ క్రియేట్ అయ్యింది. మరో విశేషం ఏమిటంటే, రియల్ స్టార్, స్వర్గీయ శ్రీహరి భార్య డిస్కో శాంతి ఈ మూవీతో చాలాకాలం తర్వాత రీ-ఎంట్రీ-ఇస్తున్నారు. అలాగే టాలీవుడ్ కమెడియన్ సునీల్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు, అయితే అతని డబ్బింగ్ కొంచెం భిన్నంగా అనిపిస్తోంది. మొత్తానికి మంచి బజ్ క్రియేట్ చేసింది.

# సుధీర్ బాబు జటాధార





'జటాధర'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు సుధీర్‌బాబు . ఆయన హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానుంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమిది. సోనాక్షి సిన్హా కథానాయిక. తాజాగా ఈ సినిమా టీ-జర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. ఇందులో సోనాక్షి పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. దురాశకు, త్యాగానికి మధ్య జరిగే పోరాటాన్ని చూసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# చిత్రీకరణలు ఆపాల్సిందే

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం

సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్లతో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.స్టూడియోలు, ఔట్ డోర్ యూనిట్లు- అనుమతి లేకుండా ఎలాంటి సేవలు అందించవద్దు. ఈ ఆదేశాలను నిర్మాతలు, స్టూడియో యజమానులు తీవ్రంగా పరిగణించాలి. తెలుగు సినీ పరిశ్రమలోని 24 విభాగాల ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్లు ఏకపక్షంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. చర్చలు, సంప్రదింపులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దూరంగా ఉండాలి. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.

# నాని 'ప్యారడైజ్' నుంచి సెకండ్ పోస్టర్ రిలీజ్





నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం శుక్రవారం సాయంత్రం నాని రెండో పోస్టర్‌ను విడుదల చేసింది. 'జడల్' అనే పాత్రలో నాని కనిపిస్తున్న ఈ పోస్టర్, ఆయన యాటిట్యూడ్‌ను స్పష్టంగా చూపిస్తూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఈ పోస్టర్‌ను నాని తన ఎక్స్ ఖాతాలో పంచుకుంటూ, "వాడి తీరు. నేను ఒక్క అంగుళం కూడా కదలను. యుద్ధాన్ని నా వద్దకు తీసుకురండి. ఎదురుచూస్తున్నా" అని రాసుకొచ్చారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా పోస్టర్‌ను షేర్ చేస్తూ, "నా జడల్. వాడి యాటిట్యూడ్. ప్రపంచం అతనికి వ్యతిరేకంగా ఉండొచ్చు, అంతమైపోవచ్చు. కానీ వాటన్నింటినీ ఒంటరిగానే ఎదుర్కొంటాడు. మునుపెన్నడూ లేని విధంగా ఎదుగుతాడు" అని పేర్కొన్నారు. ఈ క్యాప్షన్లు సినిమాలోని పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి.సినిమాలోని ప్రతి పాత్రను రెండు పోస్టర్ల ద్వారా పరిచయం చేస్తామని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ముందుగా ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే శుక్రవారం ఉదయం ఒక పోస్టర్, సాయంత్రం రెండో పోస్టర్‌ను విడుదల చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. "అందరిలో ప్రత్యేకంగా నిలవాలనుకున్నాడు. అందుకే సింహాసనంపై కూర్చోవాలని నిర్ణయించుకున్నాడు. మా నేచురల్ స్టార్ నాని బాక్సాఫీస్‌ను ఏలుతాడు" అని నిర్మాణ సంస్థ ఎస్ఎల్‌వి సినిమాస్ ధీమా వ్యక్తం చేసింది.నాని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇటీవలే ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ పర్యవేక్షణలో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరించారు. ఈ సన్నివేశం కోసం విదేశీ స్టంట్ మాస్టర్లు కూడా పనిచేశారని, ఇది సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ప్రముఖ హిందీ నటుడు, 'కిల్' ఫేమ్ రాఘవ్ జుయల్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.'ది ప్యారడైజ్' చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ సహా మొత్తం ఎనిమిది భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

# విడుదలకు సిద్ధమవుతున్న అఖండ-2

నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహ, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన అఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.




# వార్-2..కూలీపై సర్వత్రా ఆసక్తి

## హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్



ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా -టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్- తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపైనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు. సో మన సినిమాలుగా రిసీవ్ చేసుకుంటున్నారు టాలీవుడ్ ఆడియన్స్. మరి ఆగస్టు 14న ఏ సినిమా హిట్ టాక్ తెచుకుంటుందో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సౌండ్ చేస్తుందో లెట్స్ వెయిట్.